# పోషకాహార లోపం నివారణ-అంగన్‌వాడి కార్యకర్త చేపట్టే ముఖ్యమైన చర్యలు

❖ సరిపడ్డ పోషకాహారం పొందని పిల్లలు అనారోగ్యంగా ఉంటారు. ఇది పిల్లల ఎదుగుదల, చదువు, ఇతర కార్యకలాపాలపై కూడా ప్రభావం చూపిస్తుంది. ఈ కింది చర్యల్ని సక్రమంగా తీసుకుంటే అంగన్‌వాడి కార్యకర్త పిల్లల్లో కలిగే పోషకాహార లోపాన్ని నివారించగలదు.

| సంప్రదించాల్సిన సమయం | తల్లి మరియు కుటుంబంతో చర్చించటానికి సందేశాలు/పాయింట్లు |
|---|---|
| గర్భం ధరించిన 4వ-6వ నెల: | • ఐరన్ ఫోలిక్ యాసిడ్ గురించిన కౌన్సిలింగ్ మోతాదు రక్తహీనత స్థాయిపై ఆధారపడి ఉంటుంది (100 లేదా 200 మాత్రలు మొత్తం).<br>• టెటనస్ టోక్సైడ్ ఇచ్చేలా చేయటం-రెండు మోతాదులు, ఎం.సి.పి. కార్డ్ లోని జాగ్రత్తవహించటం.<br>• ఎక్కువగా తినటం-భోజనాలు తరచు చేయటం మరియు పరిమాణం పెంచటం; అయోడైజ్డ్ ఉప్పు ఉపయోగించటం.<br>• ఎక్కువ విశ్రాంతి తీసుకోవటం-రాత్రి వేళ 8 గంటలు; పగలు 2 గంటలు.<br>• ప్రసవం కోసం ఆదా చేయటం.<br>• అంగన్‌వాడి కేంద్రం నుంచి అనుబంధాహారాన్ని పొందటం మరియు ప్రసవానికి ముందు క్రమబద్ధంగా పరీక్షలు చేయించుకోవటం. |
| గర్భవతిగా ఉన్న 7వ-9వ నెలలో: | పై అంశాలతోపాటు ఈ కింది వాటికి కూడా తప్పకవహించాలి.<br>• ఐరన్ ఫోలిక్ యాసిడ్ టెటనస్ టోక్సైడ్‌లని పూర్తిగా తీసుకోనట్లైతే తీసుకునేలా చేయండి.<br>• ప్రసవానికి ముందు కనీసం 3 సార్లు (ఎన్.హెచ్.డి. సమయంలో) రక్తపోటుతోపాటు పరీక్ష చేయించుకోండి.<br>• కుటుంబానికి ఆసుపత్రిలో ప్రసవం చేయించాలనే స్పష్టమైన ప్రణాళిక ఉండేలా సిద్ధిపరచడం (ఆసుపత్రిని. ఎన్నికచేసుకోవడం, డబ్బు ఆదా చేయటం, రవాణా కోసం ఏర్పాటు, వెంట వచ్చే వ్యక్తిని గుర్తించటం).<br>• ఒకవేళ ఇంట్లో ప్రసవం అయ్యే పరిస్థితి ఏర్పడితే దానికోసం సిద్ధంగా ఉండటం (ఎస్.బి.ఏ.ని గుర్తించటం, డి.డి.కే./బ్లేడ్ మరియు దారం, పరిశుభ్రమైన బట్టనిని సిద్ధంగా ఉంచుకోవటం.)<br>• అత్యవసర పరిస్థితి ఎదురైతే దానికి తగినట్లుగా పూర్తిగా సిద్దిపాటుకలిగి ఉండటం (సరైన ఆసుపత్రిని గుర్తించటం, రక్తదాత, ఫోన్ నంబర్లని గుర్తించటం).<br>• పుట్టిన శిశువు తక్షణ సంరక్షణ కోసం సిద్ధపడి ఉండటం (ముందస్తుగా మరియు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వటం, వెంటనే శరీరానికి హత్త పెట్టి సంరక్షణ ఇవ్వటం, స్నానం చేయించటం ఆలస్యం చేయటం, బొడ్డుపై ఏదీ రాయకపోవటం).<br>• కుటుంబ నియంత్రణ కోసం సిద్ధంగ చేయడం: ప్రసవం తర్వాత  విరామం (ఐ.యు.డి.) లేదా పరిమితంగా (టి.ఎల్.), లేదా భర్తచే.(ఎన్.ఎస్.వి.).<br><br>కోడలు ప్రసవించటానికి తన పుట్టింటికి వెళ్తునట్లైతే (సాధారణంగా 7 నుంచి 9 నెలల మధ్య) గ్రామం వదిలి వెళ్లటానికి ముందు ఆమెకి అవసరమైన అన్ని సేవలు మరియు కౌన్సిలింగ్ పొందేలా, నవీకరించిన టీకా కార్డ్స కోసం శ్రద్దవహించండి. దీనిలో  ఆసుపత్రిలో ప్రసవం జరగటానికి తయారీ; పరిశుభ్రమైన ఇంటి ప్రసవం, ప్రసవం అయిన తర్వాత సంరక్షణ (కొత్తగా పుట్టిన శిశువు సంరక్షణ) మరియు అత్యవసర పరిస్థితికి తయారీ కూడా భాగంగా ఉండాలి. |
| ప్రసవించే రోజు: | • వెంటనే మరియు కేవలం తల్లిపాలు (తల్లిపాలు ఇవ్వటానికి ముందు ఏ రకమైన ద్రవాలు ఇవ్వరాదు).<br>• ఇన్‌ఫెక్షన్‌ని నివారించటానికి వ్యక్తిగత పరిశుభ్రత (కనీస నిర్వహణ, చేతులు శుభ్రం చేసుకోవటం, బొడ్డు సంరక్షణని కొనసాగించటం) చేతుల మార్పిడి వీలైనంత వరకు తగ్గించడం.<br>• బి.సి.జి. మరియు ఓ.పి.వి.-0.<br>• తల్లుల సమస్యల్ని గుర్తించటానికి కౌన్సిలింగ్-రక్తస్రావం మరియు జ్వరం.<br>• పుట్టిన శిశువు బలహీనమైనదా అని పరీక్షించాలి:<br>○ ఊహించిన తేదీ కంటే 1 నెల కంటే ఎక్కువ ముందుగా పుట్టటం లేదా<br>○ 2 కేజీల కంటే తక్కువగా పుట్టిన బరువు, లేదా<br>○ పుట్టిన రోజు నుంచి బలహీనంగా ఆహారం తీసుకోవటం. |

| సంప్రదించాల్సిన సమయం | తల్లి మరియు కుటుంబంతో చర్చించటానికి సందేశాలు/పాయింట్లు |
|---|---|
| ప్రసవించే రోజు: | • శిశువు బలహీనంగా ఉంటే, పరిశుభ్రత, వెచ్చదనం మరియు తల్లిపాలు, శరీరాలు తాకుతూ ఉండటం వంటి ప్రత్యేకమైన ప్రయత్నాల కోసం కౌన్సిలింగ్.<br>• కొత్తగా పుట్టిన శిశువుకి ఉన్న అనారోగ్యాన్ని త్వరగా గుర్తించటానికి (చురుకుదనం మరియు ఆహారం తీసుకునే శక్తి తగ్గిపోవటం మరియు ఆసుపత్రికి వెంటనే సూచించటానికి కౌన్సిలింగ్ చేయటం. |
| పుట్టిన తర్వాత మొదటి వారం: (పుట్టిన రోజు తర్వాత కనీసం మరొక రెండు సందర్శనలు, కొత్తగా పుట్టిన శిశువు బలహీనంగా ఉంటే మరికొన్ని) | • నిరంతరం ఆహారం తీసుకోవటం, వెచ్చదనం, పరిశుభ్రతలపై కౌన్సిలింగ్.<br>• కొత్తగా పుట్టిన శిశువుకి ఉన్న అనారోగ్యాన్ని త్వరగా గుర్తించటానికి (చురుకుదనం మరియు ఆహారం తీసుకునే శక్తి తగ్గిపోవటం మరియు ఆసుపత్రికి వెంటనే సూచించటానికి కౌన్సిలింగ్ చేయటం.<br>• తల్లికి ఉన్న సమస్యలు గుర్తించి మరియు సూచనలు చేయటానికి కౌన్సిలింగ్-జ్వరం, దుర్వాసన, తాజా రక్తస్రావం.<br>• బలహీనమైన శిశువుల్ని నిర్వహించటంలో సహాయం:<br>○ తరచు సందర్శనలు చేయటం- ఆహారం సక్రమంగా తీసుకునేంత వరకు రోజుకి రెండుసార్లు.<br>○ పరిశుభ్రత, ఆహారం, వెచ్చదనం, శరీరాలు తాకుతూ ఉండేలా సంరక్షణతో సహా మరిన్ని ప్రయత్నాలు.<br>○ అవసరమైతే తల్లిపాలు పిండి ఇవ్వాలి. |
| పుట్టిన తర్వాత **8-30** రోజులు: | • నిరంతర ఆహారం, వెచ్చదనం, పరిశుభ్రతలపై కౌన్సిలింగ్.<br>• అనారోగ్యంగా ఉన్న కొత్తగా పుట్టిన శిశువు కోసం కౌన్సిలింగ్(ఇంతకు ముందు మాదిరిగా).<br>• తల్లిపాల సమస్యల్ని గుర్తించటం మరియు నిర్వహించటం.<br>• టీకా.<br>• బలహీనమైన శిశువుల్ని నిర్వహించటంలో సహాయపడటం (ఇంతకు ముందు మాదిరిగా).<br>• బిడ్డకు బిడ్డకు మధ్య విరామం కోసం కౌన్సిలింగ్ (ఎంపికల జాబితా కేటాయింపు మరియు అనుబంధ నర్స్, మంత్రసానికి సూచన). |
| **1-5** నెలల మధ్య వయస్సు: | • 6 నెలల వరకు ప్రత్యేకంచి తల్లిపాలు కోసం కౌన్సిలింగ్ మరియు మద్దతునివ్వటం.<br>• టీకాలు మరియు అంగన్‌వాడి కేంద్రంలో ప్రతీ నెల బరువు పరీక్షించుకోవటం.<br>• బిడ్డకు బిడ్డకు మధ్య విరామం గురించి కౌన్సిలింగ్ (లభించే ప్రత్యామ్నాయాల జాబితా కేటాయింపు మరియు అనుబంధ నర్స్, మంత్రసానికి సూచన)<br>• ఎవరైనా మహిళ బిడ్డకు బిడ్డకు మధ్య విరామం పద్ధతిని ఉపయోగిస్తుంటే, సరఫరాలు అందచేయండి.<br>• 6 నెలలు పూర్తయిన తర్వాత అనుబంధ ఆహారం అందచేయటం. |
| **6-8** నెలల మధ్య వయస్సు: | • సక్రమమైన అనుబంధ ఆహారం అందచేయటం.<br>○ బియ్యం, కిచిడి లేదా రొట్టె వంటి పాక్షిక ఘనాహారాల్ని క్రమేణా ఆరంభించటం.<br>○ వేరుగా గిన్నెలో ఆహారం ఇవ్వటం, ప్రతీరోజూ కనీసం 2-3 సార్లు ఆహారం ఇవ్వాలి, ప్రతీరోజూ పాక్షిక ఘనాహారాలు మొత్తం కనీసం 2 చిన్న గిన్నెలు (200 గ్రా).<br>○ ఆహారానికి నెయ్యి లేదా నూనె చేర్చాలి.<br>○ తల్లిపాలని కొనసాగించాలి ముఖ్యంగా రాత్రి వేళ కొనసాగించాలి.<br>○ ప్రతిస్పందించి ఆహారం అందచేయటం: సంకేతాలు అర్థం చేసుకోవాలి, ఆహారం అందించటానికి పిల్లలతో కలిసి కూర్చోవాలి. అనారోగ్యం తర్వాత ఆహారం ఎక్కువగా ఇవ్వాలి.<br>• మీజిల్స్ టీకా, విటమిన్ ఏ ల గురించి 9 నెలల వయస్సులో గుర్తు చేయాలి.<br>• అంగన్‌వాడి కేంద్రం నుంచి ప్రతీ నెల బరువు చూడటం మరియు అనుబంధ ఆహారం పొందాలి.<br>• ప్రత్యేకమైన మద్దతు అవసరమైన కుటుంబాల్ని గుర్తించటం (కావల్సినంతగా ఆహారం లేకపోవటం, లింగ విచక్షణ, సంరక్షకులకు సంరక్షణ నైపుణ్యాలు లేకపోవటం).<br>• బిడ్డకు బిడ్డకూ మధ్య విరామానికి కౌన్సిలింగ్ (లభించే ప్రత్యామ్నాయాలు కేటాయించండి మరియు అనుబంధ నర్స్, మంత్రసానికి సూచించండి). |
| **9-24** నెలల మధ్య వయస్సు: | • 12 నెలల తర్వాత పిడియాట్రిక్ ఐరన్ ఫోలిక్ యాసిడ్ అనుబంధ ఆహారం కోసం కౌన్సిలింగ్.<br>• ఈ కింది వాటికి నిరంతరం శ్రద్ధవహించాలి:<br>○ సక్రమమైన అనుబంధ ఆహారం (ఇంతకు ముందు మాదిరిగానే, కానీ రోజుకి 3-4 సార్లు పెంచాలి, మొత్తం కనీసం 3 చిన్న కప్పులు ఇవ్వాలి లేదా ప్రతీరోజూ 300 గ్రా ఇవ్వాలి, 18 నెలలు వచ్చే నాటికి ప్రతీ రోజూ 500 గ్రా పె ంచాలి)<br>○ అనారోగ్యం తర్వాత ఆహారం ఎక్కువగా ఇవ్వాలి.<br>○ టీకాలు, విటమిన్ ఏ, మీజిల్స్ సరైన సమయానికి ఇవ్వాలి.<br>• ప్రతీ నెల బరువు పరీక్షించాలి.<br>• ప్రత్యేకమైన మద్దతు కావల్సిన కుటుంబాల్ని గుర్తించాలి (ఆహారం లోటు, లింగ విచక్షణ,సంరక్షకులకు సంరక్షణ నైపుణ్యాలు లేకపోవటం). |